ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
గురువారం 18-12-2025 పేజీలు : 06



భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా

## ప్రణాళికలు రూపొందించాలి

- నగర మేయర్ గుండు సుధారాణి

2 లో..

# మూడో విడతలో హోరాహోరీ

## ప్రశాంతంగా ముగిసిన 'పంచాయతీ' పోరు



వరంగల్, డిసెంబర్ 17 :
పంచాయతీ ఎన్నికల్లో మొదటి, రెండు విడతల్లో కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించినా మూడో విడతలో బీఆర్ఎస్ గట్టి పోటీ ఇచ్చింది. బీజేపీ కూడా ఇక్కడ పలు పంచాయతీల్లో తమ పట్టును నిరూపించుకున్నది. మూడో విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. భారీ బందోబస్తు మధ్య ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరిగింది. ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి ఓటు హక్కును వినియోగించుకున్నారు. 1,42,637 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో ఐదు మండలాల్లో కలిపి 86.42 శాతం పోలింగ్ నమోదైంది.

### బందోబస్తు మధ్య ఓట్ల లెక్కింపు

పోలీస్ బందోబస్తు మధ్య మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. సర్పంచ, వార్డుసభ్యుల బ్యాలెట్‌లను వేరు చేసి ముందుగా వార్డుసభ్యుల ఓట్లను లెక్కించారు. అనంతరం అన్ని వార్డుల్లోని సర్పంచు బ్యాలెట్ పేపర్లన్నింటిని కలిపి 25 ఓట్లకు ఓ కట్ట కట్టి బ్యాలెట్లను లెక్కించారు.

### వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సరళి పరిశీలన

మూడో విడత జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కలెక్టరేట్ నుంచి వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించారు.





ములుగు జిల్లాలో ప్రశాంతంగా

## ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర

2 లో..



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా ముగిసింది.మూడు విడతల లోనూ ఎన్నికలు సజావుగా కొనసాగాయని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ దివాకర తెలిపారు.మూడవ విడత పోలింగ్ బుధవారం ఉదయం 7 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమైంది.



శాయంపేట, దామెర మండలాల్లో

## పోలింగ్ కేంద్రాలు పరిశీలన

పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

# ములుగు జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా ముగిసింది.మూడు విడతల లోనూ ఎన్నికలు సజావుగా కొనసాగాయని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ దివాకర తెలిపారు.మూడవ విడత పోలింగ్ బుధవారం ఉదయం 7 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమైంది.వాజేడులో విపరీతమైన మంచు కురుస్తున్నప్పటికీ చలిని సైతం లెక్క చేయకుండా ఓటు హక్కు వినియోగించు కునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు బారులు తీరారు.నూగూరు వెంకటాపురం,కన్నాయి గూడెం,వాజేడు మండలాల పరిధిలో ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. మూడవ విడతలో మొత్తం 46 సర్పంచ్ స్థానాలకుగాను, నామినేషన్ల ఉపసంహరణ నాటికే 01 స్థానం ఏకగ్రీవం అయ్యాయి. దీంతో మిగిలిన 45 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అదేవిధంగా మొత్తం 408 వార్డు స్థానాలకుగాను 79 వార్డు స్థానాలు ఏకగ్రీవం ఆయ్యాయి.వీటిని మినహాయిస్తూ,329 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి.మూడు మండలాల వ్యాప్తంగా 53, 918 ఓటర్లు ఉండగా వారిలో 45,228 మంది తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని,మూడవ విడతలో 83.88 శాతం పోలింగ్ నమోదయిందని తెలిపారు.మొదటి విడత ఎన్నికల్లో భాగంగా డిసెంబర్ 11వ తేదీన గోవిందరావుపేట,తాడ్వాయి ఏటూరునాగారం మూడు మండలాలలోని 39 సర్పంచ్ స్థానాలకు, 287 వార్డు మెంబర్స్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించామని,మూడు మండలాల వ్యాప్తంగా 60, 361 ఓటర్లు ఉండగా వారిలో 47,472 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించు కున్నారని మొదటి విడతలో 78.65 శాతం పోలింగ్ నమోదు కావడం జరిగిందని వివరించారు.రెండవ విడత ఎన్నికలలో భాగంగా డిసెంబర్ 14న ములుగు, వెంకటాపూర్,మల్లంపల్లి మూడు మండలాలలోని 37 సర్పంచ్ స్థానాలకు,315 వార్డు మెంబర్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించామని ఈ మూడు మండలాల వ్యాప్తంగా మొత్తం 54,949 ఓటర్లు ఉండగా వారిలో 45,565 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించు కున్నారని రెండవ విడతలో 82.93 శాతం పోలింగ్ నమోదు కావడం జరిగిందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా 1306 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా,భారీగా ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.జిల్లా అధికారులు ఎక్కడికక్కడ ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ఓటు హక్కుపై అవగాహన కల్పించి,వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు,ఫొటోలతో కూడిన ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం,బిఎల్ఓలతో హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేసి ఓటర్లకు వారిఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉందనే విషయాన్ని తెలియజేసేలా చర్యలు తీసుకోవడంతో ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.ఓటరు ఐడీ కార్డు లేని పక్షంలో ఎన్నికల సంఘం ధృవీకరించిన 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని విస్తృత ప్రచారం చేయడం సత్ఫలితాలు ఇచ్చిందని కలెక్టర్ తెలిపారు. మొదటి విడతలో పోలింగ్ 78.65 శాతం,రెండవ విడతలో పోలింగ్ 82.93 శాతం నమోదు కావడంతో, పోలింగ్ శాతం క్రమంగా పెరుగినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.మూడు విడతలలోనూ పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించు కున్నారని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేయించామని,వెబ్ క్యాస్టింగ్ జరిపించామని,మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ తీరును నిశితంగా పరిశీలన చేశారని అన్నారు.కలెక్టరేట్ నుండి కూడా ఆయా పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఓటింగ్ తీరును,స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరిగిందని ఆన్నారు.ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయడంలో సహకరించిన అన్నిశాఖల అధికారులకు,సిబ్బందికి, పోలీస్ యంత్రాంగానికి, పాత్రికేయులకు అలాగే శాంతి యుతంగా ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో మూడు దశలుగా నిర్వహించిన పంచాయితీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా పూర్తవడం ప్రజల సహకారం వల్లనే సాధ్యమైందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థను మరింతబలోపేతం చేసే విధంగా ప్రజలు చూపిన బాధ్యతాయుత ప్రవర్తన ప్రశంసనీయమని కలెక్టర్ పేర్కొన్నారు.

# శాయంపేట, దామెర మండలాల్లో పోలింగ్ కేంద్రాలు పరిశీలన

**పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**






**హనుమకొండ డిసెంబర్ 17(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా శాయంపేట, దామెర మండల కేంద్రాల్లోని గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం పరిశీలించారు.శాయంపేట మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించి పోలింగ్ సరళి, ఓటింగ్ శాతం గురించి ఎన్నికల అధి కారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా దామెర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వివరాలను ఎన్నికల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఆయా మండలాల్లో రెండువేలకుపైగా ఓటర్లు ఉన్న పెద్ద గ్రామపంచాయతీలు ఉన్నచోట్ల నాలుగు టేబుల్స్ వేసి కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ కేంద్రాలలో ప్రారంభమయ్యే కౌంటింగ్ ప్రక్రియను అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ కు సంబందించిన అంశాలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఓ మేన శ్రీను, పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, మండల ప్రత్యేకాధికారులు జయంతి, బాలరాజు, ఎంపీడీవోలు ఫణి చంద్ర, కల్పన, తహసిల్దార్లు ప్రవీణ్ కుమార్, జ్యోతి వరలక్ష్మి దేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇటికాల బిక్షపతి చిత్ర పటానికి నివాళులు అర్పించిన

**ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు**



**వర్ధన్నపేట, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):** మండలంలోని, కట్రీయాల గ్రామనికి చెందిన ఇటికాల బిక్షపతి ఆకాల మరణం చెంది నేటికి సంవత్సరం పూర్తి అయినందున , సంవత్సరికం కార్యక్రమానికి వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు హాజరై బిక్షపతి చిత్ర పటానికి దండ వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమములో గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి చోటే బై, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి అక్బర్,మహిళా మండల నాయకురాలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తీగల సునీత గౌడ్, ఇందిరమ్మ కమిటీ నెంబర్ తాటికాయాల కుమార స్వామి, రెండోవ వార్డు సభ్యులు ఎండి రషీద్ , నాల్గవ వార్డు సభ్యులు చేవ్వల్ల సమత,ఇదోవ వార్డు సభ్యులు కొంద్రతి సునీత, ఏడోవ వార్డు సభ్యులు ఎలికట్టే చిన్న రాజు, పదోవ వార్డు సభ్యులు సుల్తాన్ మాధవి,చెంగల రవి, బైరీ రాజు,బుర్ర రాజు, కొంద్రతి సంతోష్,ఇటికాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కూలీల హక్కులపై దాడి చేసే బిల్లును రద్దు చేయాలి

**డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్**




**హనుమకొండ, డిసెంబర్-17 (ప్రజాజ్యోతి):** దశాబ్దాల పోరాటాల ఫలితంగా గ్రామీణ కూలీలు సాధించుకున్న ఉపాధి హక్కులను కాలరాసే కొత్త బిల్లును తక్షణమే రద్దు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి, కూలీల పని హక్కును తొలగించే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. ఇది భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా భావించాలన్నారు.బుధవారం హనుమకొండ అంబేద్కర్ విగ్రహ సెంటర్‌లో డిబిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలతో ఎలాంటి సంప్రదింపులు లేకుండా బిల్లును ప్రవేశపెట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. డిమాండ్ ఆధారిత ఉపాధి వ్యవస్థను కేంద్రం ఇష్టానుసారంగా నిధులు కేటాయించే సాధారణ పథకంగా మార్చే ప్రయత్నమని విమర్శించారు.కొత్త బిల్లు ద్వారా రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపడం, గ్రామ సభల అధికారాలను తగ్గించడం, కూలీలపై నిఘా పెంచడం జరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా మహిళా కూలీలు, వలస కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది 73వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.కూలీల జీవనాధారమైన ఉపాధి హామీ చట్టాన్ని కాపాడేందుకు ఈ బిల్లును ఏకగ్రీవంగా తిరస్కరించి వెంటనే వెనక్కి తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విశ్వనాథ కాలనీలో అయ్యప్ప పడిపూజ

**- హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు**



**వరంగల్ సిటీ, డిసెంబర్ 17(ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు నియోజకవర్గం 41వ డివిజన్ శంభునిపేట విశ్వనాథ కాలనీలో నాగమయ్య గుడి ప్రధాన అర్చకులు జాగుర్లపూడి కోటయ్య శర్మ గురు స్వామి నివాసంలో బుధవారం మహా పడిపూజ నిర్వహించారు. మహేష్ గురు స్వామి నేతృత్వంలో విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు హాజరై పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాలనీల అధ్యక్షులు కర్నె రవీందర్, గురుస్వాములు సుభాష్ స్వామి, రామన్న, అయ్యప్ప స్వాములు, కాలనీవాసులు సత్యనారాయణ, వాసుదేవ్, రుక్మాచారి, మరియు మహిళల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ం

## కిట్స్ వరంగల్ అధ్యాపకురాలు కొట్టే శైలజకు డాక్టరేట్



**హసన్‌పర్తి,డిసెంబర్-17(ప్రజాజ్యోతి):**
కిట్స్ వరంగల్‌లోని ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న కొట్టే శైలజకు డాక్టరేట్ లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరులోని కోనేరు లక్ష్మయ్య విద్యా ప్రతిష్ఠానం ద్వారా ఆమెకు పీహెచ్‌డీ డిగ్రీ ప్రదానం చేసినట్లు కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.బుద్ధిమంతమైన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల అభివృద్ధి, యంత్రాభ్యాసం, లోతైన అభ్యాస పద్ధతుల ఆధారంగా ఈఈజీ సంకేతాల ద్వారా భావోద్వేగాల గుర్తింపు అంశంపై శైలజ పరిశోధన సాగించారు. ఈ పరిశోధన గుంటూరులోని కోనేరు లక్ష్మయ్య విద్యా ప్రతిష్ఠానానికి సమర్పించగా, అక్కడి ఈసీఎం విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జె.ఆర్.కె. కుమార్ దబ్బకుటి పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తయింది. ఈఈజీ ఆధారిత భావోద్వేగ గుర్తింపు విధానం ద్వారా భావోద్వేగ, మానసిక ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుందని, సకాలంలో వైద్య సహాయం అందించి జీవన నాణ్యతను మెరుగుపరచవచ్చని ప్రొఫెసర్ అశోకరెడ్డి వివరించారు. నాడీ సంబంధిత వ్యాధులు, మానసిక ఆరోగ్య పర్యవేక్షణలో ఈ పరిశోధన ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. శైలజ పరిశోధనకు సంబంధించిన సాంకేతిక పత్రాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పరిశోధనా పత్రికల్లో ప్రచురితమయ్యాయని వెల్లడించారు.ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, సంస్థ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి. నారాయణరెడ్డి, అదనపు కార్యదర్శి వొడితల సతీష్‌కుమార్, ఏకశిల విద్యా సమితి సభ్యుడు అల్లూరి సత్యనారాయణ రాజు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి కొట్టే శైలజను శుభాకాంక్షలతో అభినందించారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్‌రెడ్డి, అకడమిక్ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ కె. వేణుమాధవ్, ఈసీఐఈ విభాగాధిపతి ప్రొఫెసర్ కె. శివాణి, ఇతర డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని శైలజకు శుభాకాంక్షలు తెలిపారు.

## భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన మేయర్ కమిషనర్**

**- త్వరలో అధికారులతో 2 వర్క్ షాప్ ల ఏర్పాటు కు చర్యలు**



**వరంగల్ సిటీ, డిసెంబర్ 17(ప్రజాజ్యోతి):**
నగరంలో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక లు రూపొందించాలని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ లో భాగంగా నగరంలో 0- 5 సం.ల మధ్య వయస్సు గల పిల్లల మానసిక వికాసం పక్వత కోసం అందుకు అనువైన కార్యక్రమాలకు డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులు రూపకల్పన చేయాలని అన్నారు. ఈ సందర్భంగా డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులు దేశంలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను మేయర్ కమిషనర్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా నగరంలో చేపట్టడానికి సాధ్య సాధ్యాలపై చర్చించారు. అనంతరం మేయర్ వాటి ఏర్పాటును వివరిస్తూ అధికారులను ప్రధాన భాగస్వామ్యం చేస్తూ రెండు వర్క్ షాప్ లు నిర్వహించి అవగాహన కలిగించి అందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సత్యనారాయణ, ఈ ఈ రవి కుమార్, డి ఈ కార్తీక్ రెడ్డి, డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులు సోహానీ గుప్తా, ఎలెన్, వి ఎల్ ఎఫ్ ఫౌండేషన్ ప్రతినిధి అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో గుప్పుమంటున్న గుడుంబా ఆగం అవుతున్న యువత

**వాడకోక్క బెల్ట్ షాపు మద్యం మత్తులో ప్రజలు**

**లిఏదుగుతున్న యువతను గుట్టు చప్పుడు కాకుండా బలి చేస్తున్న గుడుంబా**

**రాయపర్తి డిసెంబర్ 17 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలలో,తండాలలోఒకవైపు గుడుంబా మహమ్మారితోప్రజలు ఇబ్బందులు పడుతున్న, అనారోగ్యాల పాలవుతున్న కనీసం ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.చిన్న వయస్సు లోనే భర్తను కోల్పోయి విధవలుగా గా మారుతున్న కుటుంబాలు, చేతి కందిన కొడుకులు మద్యానికి బానిసై, గుడుంబ మహమ్మారి బారినపడి మరణిస్తుంటే దిగాలు పడి చేసేదేమీ లేక చేతులు ముడుచుకుని కూర్చుని శాపానార్థాలు పెడుతున్న తల్లిదండ్రులు.గుటుక్కు మనిపిస్తున్న గుడుంబా ,సార. గుట్కా, తంబాకు, ఏక్కడ పడితే అక్కడ విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తుంటే గుడ్లప్పగించి చూస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు. ఇది కాకుండా జోరుగా సాగుతున్న బెల్ట్ షాపు దందా పట్టించుకోని అధికారులు. ఎన్నికల పుణ్యమా అని లక్షలాది రూపాయలను విక్రయాలు చేసుకున్న బెల్ట్ షాపుల వ్యాపారులు. దీన్నిబట్టి ఎంత మంది ప్రజలు కూడా మద్యం బారిన పడి అనారోగ్య ము పాలు అవుతున్నారో అర్థం చేసుకోవచ్చు.ఒక్క రాయపర్తి మండలంలోని 40 గ్రామాలలో వందలాదిగా వెలుస్తున్న బెల్ట్ షాపులు. మంచినీళ్లు దొరకని గ్రామాలు ఉన్నాయి కానీ మందు దొరకని గ్రామాలు లేవడంలో ఆశ్చర్యం లేదు. ఇన్ని షాపుల లోమద్యం విక్రయించబడుతున్న కనీసం అటువైపు అయినా చూడకుండా ఉంటున్న ఎక్సైజ్ అధికారులు. ఒక్కో క్వార్టర్ మందు సీసాలపై రేట్లు పెంచి అమ్ముతున్న బెల్ట్ షాపుల విక్రయదారులు. చోద్యం చూస్తున్న సిబ్బంది. రాయపర్తి మండల కేంద్రంలో ఏర్పాటు అయిన బ్రాందీ షాపులు కళాశాలకు కూత వేటూ దూరంలో నిర్వహిస్తున్న, ఎస్సీ కాలనీకి పక్కనే ఉన్న రాయపర్తి నుండి అన్నారం దేవస్థానానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఏర్పాటు చేయడంపై ఆంతర్యం ఏమిటని ప్రజలు కాలనీ ప్రజలు మహిళలు ఆ దారిన వెళ్లాలంటేనే ఇబ్బందులు పడుతున్నారని మందు బాబులు త్రాగి తందనాలాడుతూ రోడ్లపై న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్నారనీ వెంటనే జనావాసాలకు దూరంగా బ్రాందీ షాపులను ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నారు. యువతను పెడదారి పట్టిస్తున్న గుడుంబాను గుట్కాలను తంబాకును నియంత్రించాలని బ్రాందీ షాపును జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేయలని డిమాండ్ చేస్తున్నారు.పల్లె కొంపల్లో, బస్తి గల్లిలో ఆగమైపోతున్న యువతను రక్షించుకోవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందని నొక్కి వక్కానిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ బెల్ట్ షాపులపై గుడుంబా తయారీదారులపై విక్రయదారులపై చర్యలు తీసుకోవాలని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారూపల్లెలో గుడుంబా పట్టపగలే ఒల్లు విరుచు కుంటుంటే ప్రభుత్వం దీనిని అరికట్టకపోతే యువత బలహీనమై పని చెయ్యలేని తనం మధ్యన ఆనారోగ్యం పాలవుతున్నారు.బాధ్యత మరిచి యువత కన్నవారికి భారమౌతుంటే ఎక్సైజ్ శాఖ ఎరులై సంధుల్లో పారుతున్న గుడుంబా సారను అరికట్టి ప్రజల ఆరోగ్యం పై దృష్టి సారించాలి అని ప్రజలు కోరుతున్నారు.యువతను నిర్వీర్యం చేస్తున్న గుడుంబా మహమ్మారిని తరిమికొట్టాలని బెల్టు షాపుల విక్రయదారుల పై చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరుతున్నారు.

## సైబర్ నేరాలపై పోస్టర్లను విడుదల చేసిన జిల్లా కలెక్టర్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్రాడ్ కా ఫుల్ స్టాఫ్, 6వారల సైబర్ అవగాహన కాంపెయిన్ కార్యక్రమ%శీ%లో భాగంగా సైబర్ క్రైం ఆధ్వర్యంలో బుధవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తన ఛాంబర్లో సైబర్ నేరాలపై పోస్టర్లను విడుదల చేసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..మీ వ్యక్తిగత సమాచారాన్ని,ముఖ్యంగా పాస్‌వర్డ్‌లు,బ్యాంక్ వివరాలు,ఓటిపిలను ఎవరి తోనూ పంచుకోవద్దన్నారు. అపరిచిత లింక్‌లపై క్లిక్ చేయవద్దని,ఫోన్ ద్వారా వచ్చిన




అటాచ్‌మెంట్‌లను తెరవవద్దని సూచించారు. డిజిటల్ అరెస్ట్,బెదిరింపుల గురించి భయపడవద్దని అన్నారు.డబ్బును బదిలీ చేయమని లేదా నగదు తీసుకుని ఇవ్వమని కోరే అభ్యర్థనలను విశ్వసించ వద్దని పేర్కొన్నారు.మీరు ఏదైన మోసానికి గురైనట్లు భావిస్తే,వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్,%షుషు.ఎవఎవతీ-ఎతీఱఎవ. స్త్రశీఙ.ఱఅ% క్రైమ్ పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జీ,జిల్లా పౌర సంబంధాల అధికారి రఫీక్, విద్యుత్ శాఖ డిఈ నాగేశ్వర రావు,సైబర్ క్రైం కానిస్టేబుల్ శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్పీ

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ పరిశీలించారు. ఎన్నికల కౌంటింగ్ హాలు ను, ఎన్నికలు జరుగుతున్న విధానాన్ని రిటర్నింగ్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగాలని అధికారులకు సూచించారు. కౌంటింగ్ హాల్లో ఓట్ల లెక్కింపు విధానాన్ని పరిశీలించి అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులతో ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు ఇవ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. మండలంలో 144 సెక్షన్ ఉందని ప్రజలు గుమ్మి కూడకుండా ఉండాలని ప్రజలు పోలీసు అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద అధిక సంఖ్యలో ప్రజలు ఉండకుండా పలు జాగ్రత్తలు



తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ పోలింగ్ అధికారి ఎంపీడీవో రవీంద్రనాథ్, తహసిల్దార్ రామారావు, అడిషనల్ ఎస్పీ నరేష్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు పవన్ కుమార్, సాయి శశాంకు లతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# బాధితుడని పరామర్శించిన టి ఆర్ పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్



**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి ,డిసెంబర్ 16:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్భూపాలపల్లి ప్రభుత్వ వంద పడకల దవాఖానలో కార్లమస్ కాలనీకి చెందిన కన్నివేని సత్యం (మేస్త్రీ) ప్రమాదవశాత్తు గాయపడిన ఘటనపై బుధవారం రోజున తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆసుపత్రిని సందర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వైద్యులను అడిగి వివరాలు తెలుసుకొని, బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.కన్నివేని సత్యం భూపాలపల్లి ఒకటవ గని ప్రాంగణంలో దుబ్యాల దేవేందర్ రావు కాంట్రాక్టర్ నిర్మిస్తున్న షెడ్లలో మేస్త్రీగా పని చేస్తున్న సమయంలో, ప్రమాదవశాత్తు షెడ్డుపై నుంచి కిందపడి రెండు కాళ్లు విరగడంతో తీవ్రంగా గాయపడ్డారు. రోజువారీ కూలీపై ఆధారపడి జీవించే ఈ కుటుంబానికి ఈ ప్రమాదం తీవ్ర ఆర్థిక భారంగా మారింది. అయితే ఈ ఘటన జరిగి ఏడు రోజులు గడిచినా కూడా సంబంధిత కాంట్రాక్టర్ దుబ్యాల దేవేందర్ రావు బాధితుడిని పరామర్శించడానికి రాకపోవడం అత్యంత బాధాకరమని రవి పటేల్ గారు ఆవేదన వ్యక్తం చేశారు. తన వద్ద పని చేసే కార్మికుడికి ఇలాంటి ప్రమాదం జరిగితే, అతడి వైద్య ఖర్చులు భరించడం, అవసరమైన ఆపరేషన్ చేయించడం, కుటుంబాన్ని ఆదుకోవడం కాంట్రాక్టర్ యొక్క నైతిక బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.కనుక వెంటనే కన్నివేని సత్యం కుటుంబాన్ని ఆదుకొని, అతడికి అయ్యే ఆసుపత్రి ఖర్చులు పూర్తిగా భరించి, మెరుగైన వైద్యం అందించాలని రవి పటేల్ గారు డిమాండ్ చేశారు. మానవతా దృక్పథంతో కార్మికుల పట్ల కాంట్రాక్టర్లు బాధ్యతగావ్యవహరించాలని ఈ సందర్భంగా తెలిపారు.

# అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన రంగశాయిపేట

- శ్రీ సీతారామచంద్ర ఆలయంలో ఘనంగా అయ్యప్ప గ్రామ పడిపూజ
- హాజరైన నగర మేయర్ సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, పలువురు రాజకీయ ప్రముఖులు
- భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ



**వరంగల్ సిటీ, డిసెంబర్ 17(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని రంగశాయిపేట గ్రామం మొత్తం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. బుధవారం స్థానిక శ్రీ సీతారామచంద్ర ఆలయంలో 'అయ్యప్ప సేవా పరపతి సంఘం' ఆధ్వర్యంలో 17వ గ్రామ మహా పడిపూజను వైభవోపేతముగా నిర్వహించారు. స్వామి శరణం.. అయ్యప్ప శరణం.. స్వామియే శరణం అయ్యప్ప.. అంటూ అయ్యప్ప మాలధారుల శరణు ఘోషతో దేవాలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పడిపూజను వీక్షించడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు. అయ్యప్ప సేవా పరపతి సంఘం అధ్యక్షుడు కొల్లూరి యోగానంద్ గురుస్వామి ఆలపించిన అయ్యప్ప భక్తి గీతాలు భక్తులను ఆద్యంతం ఆకట్టుకున్నాయి. యోగానంద్ గురుస్వామి గానానికి భక్తుల గొంతు తోడై ఆలయ ప్రాంగణమంతా అయ్యప్ప భక్తి గీతాలతో మార్మోగింది. వేద బ్రాహ్మణోత్తములైన బ్రహ్మశ్రీ వెలిదే ప్రదీప్ శాస్త్రి, భార్గవ శర్మ ల మంత్రోచ్ఛారణలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పడిపూజలో వందలాదిమంది మాలధారులు, భక్తులు పాల్గొని అయ్యప్ప అభిషేకాన్ని కనులారా వీక్షించి స్వామి వారి కరుణాకటాక్ష వీక్షణాలకు పాత్రులైనారు. ఈ పడి పూజలో నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కార్పొరేటర్లు గుండు చందన పూర్ణచందర్, మరుపల్ల రవి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ సుధారాణి మాట్లాడుతూ అయ్యప్ప మాల ధారణతో మన సంస్కృతి సాంప్రదాయాలు, సనాతన ధర్మంతో పాటు ప్రజల్లో ఆధ్యాత్మిక భావం వెల్లివిరుస్తుందని అన్నారు. అయ్యప్ప స్వాములు మండల దీక్ష తీసుకుని ఎంతో నియమనిష్ఠలు, క్రమశిక్షణతో దీక్ష పూర్తి చేసుకొని శబరిమలై యాత్ర చేసి అయ్యప్ప స్వామి కరుణ కటాక్ష వీక్షణాలతో పునీతులవుతున్నారని, అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ క్షేమంగా సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు. మానసా దేవి ప్రత్యంగిరా దేవి ఉపాసకులు కృపాకర్ గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి 18 మెట్ల యొక్క విశిష్టత, గురువును ఎందుకు పూజించాలి? ఎలా పూజించాలో గురువు యొక్క గొప్పతనాన్ని వివరించారు. అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. ఈ పడిపూజలో వెలిదే నరసింహామూర్తి, వెలిదే భార్గవ శర్మ, గురుస్వామి కత్తి ఎల్లా గౌడ్, బజ్జూరి వీరేశం, నందా రమేష్, అనుమాండ్ల రమేష్, కొండ్రెడ్డి నవీన్ రెడ్డి, దేవులపల్లి మధు, కుంట శ్రీధర్, బూర రవి గౌడ్, పాల రంజిత్, సోమ మనోహర్, పార్వతి శంకర్, బజ్జూరి ప్రభాకర్, దామెరకొండ కర్ణాకర్, బొమ్మగాని సతీష్, పోకల ఈశ్వర్, మిట్టపల్లి కపిల్, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# మాక్ పోలింగ్ నిర్వహించిన షైన్ పాఠశాల యాజమాన్యం

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, డిసెంబర్ 16.** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని షైన్ హై స్కూల్ నందు బుధవారం రోజున పాఠశాల యాజమాన్యం మాకు పోలింగ్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భూపాల్ పల్లి ఎస్సై రవళి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పోలింగ్ జరుగుతున్న తీరును పర్యవేక్షించారు ఎలాంటి కార్యక్రమాలు విద్యార్థులను నూతన ఉత్తేజాన్ని కలగజేస్తాయని తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తపరిచారు..




అనంతరం పాఠశాల కరస్పాండెంట్ భానుచందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనిషికి కల్పించిన వజ్రాయుధం లాంటిది ఓటు అని తెలుపుతూ దీని ద్వారా అసలైన నాయకులను ఎన్నుకొని అవకాశాన్ని వినియోగించుకోవాలని భావి భారత పౌరులైన విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ మాకు పోలింగ్ ద్వారా ఈ పోటీలు పాఠశాల హెడ్ బాయ్ హెడ్ గర్ల్ లకు పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలు వీరిని ఎన్నుకోవడానికి విద్యార్థులు ఎంతో ఆసక్తితో వారి వారి ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవంతి, ఇంచార్జ్ రాజేష్ కుమార్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏబిసి నూతన యూనిట్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- కుక్కల శస్త్ర చికిత్స కేంద్ర సందర్శన
- హన్మకొండ పరిధిలో నిర్మించిన సిసి రోడ్ల పరిశీలన



**వరంగల్ సిటీ, డిసెంబర్ 17(ప్రజాజ్యోతి):** అనిమల్ బర్త్ కంట్రోల్ (ఏ బి సి) కేంద్రంలో నూతన యూనిట్ (షెడ్) ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం హాసన్ పర్తి సమీపంలో బల్దియా నిర్వహిస్తున్న ఏబిసి కేంద్రంతో పాటు హన్మకొండ పరిధిలో ఇటీవల నిర్మించిన సిసి రోడ్ లకు బిల్లు చెల్లింపుల కోసం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఏబిసిలో నూతనంగా 50 కెన్నెల్స్ సామర్థ్యంతో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని కమిషనర్ పరిశీలించి మాట్లాడుతూ కుక్కలకు ఎక్కువ మొత్తంలో శస్త్ర చికిత్సలు నిర్వహించడానికి వీలుగా కొత్త షెడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, వెంటనే అట్టి షెడ్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని, డాగ్స్ షెడ్ ను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వాటికి వినియోగించే వాక్సిన్ లను హైజినిక్ వాతావరణంలో నిల్వ చేయాలన్నారు. అనంతరం హన్మకొండ పరిధి లోని 56 వ డివిజన్ పరిమళ కాలనీ,60 వ డివిజన్ టీచర్స్ కాలనీ ఫేజ్ – 2, తో పాటు 61 వ డివిజన్ ప్రశాంత్ నగర్ డాక్టర్ కాలనీ, 49 వ డివిజన్ జూలై వాడ ప్రాంతాల్లో నిర్మితమైన సి సి రోడ్ లను కొలతలు వేసి పరిశీలించి నిర్మాణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ రవి కుమార్, డి ఈ లు సారంగం, రవి కిరణ్, వర్క్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలోఐదుగురు దేవతామూర్తులకు కళ్యాణ మహోత్సవం

## సిల్వర్ జూబ్లీ వేడుకలు

**నర్సంపేటడిసెంబర్ 17( ప్రజా జ్యోతి):** నర్సంపేట 17 డిసెంబర్ 2025 బుధవారం రోజున శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణం లో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరి కొండ మాధవ శంకర్ గుప్తాఆధ్వర్యంలో ఆలయంలో ప్రతిష్టాపించిన దేవతామూర్తులకు కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ 25వ మండల పూజ మహోత్సవ భాగంలో రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణం అర్చకులు అప్పల మురళీకృష్ణ శర్మ, శ్రీ వర్ఝల ఆదిత్య శర్మ, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం అర్చకులు కూడా రామకృష్ణ శర్మ, పవన్ శర్మ,హరీష్ శర్మ, శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణము అర్చకులు ఆరుట్ల రామాచార్యులు శ్రీధరాచార్యులు శ్రీ వల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణము అర్చకులు శ్రీ సముద్రాల సుదర్శన చార్యులు హర్షాచార్యులు నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం ఊకల్, శ్రీ సువర్చలాదేవి సహిత ఆంజనేయస్వామి కళ్యాణము అర్చకులు శ్రీ వెన్నంపల్లి నిశాంత్ శర్మ అవధాని లచే కళ్యాణ మహోత్సవాలు భక్తులు పల్లకీలలో దేవత మూర్తులను సేవ చేయడం జరిగింది. ఇంతవరకు ఒక్క వేదికపై ఐదుగురు దేవతామూర్తులకళ్యాణమహోత్సవంచేయడంమొట్టమొదటిసారి గా భావిస్తూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందం వెళ్లిబుచ్చారు. వేద బ్రాహ్మణులు ఆశీర్వచనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ శింగిరకొండ మాధవ శంకర్ గుప్త, దేవాలయ అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన



కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదారం చంద్రశేఖర్ శ్రీరాం ఈశ్వరయ్య, ఇరుకుల వీరలింగం, వంగేటి గోవర్ధన్, దోమ కుంట్ల సదానందం, మాలే రాజేష్ చింతల నిరంజన్ దుబ్బ రమేష్ చిలువేరు వెంకటరాజ్యం బండారుపల్లి చెంచారావు మిడిదొడ్డి బాబురావు పెన్నా రామనందం అనంతుల రామనారాయణ పబ్బా రమేష్ వదిన పెల్లి శ్రీనివాస్ తక్కలపల్లి యుగంధర్ రావు భూపతి లక్ష్మీనారాయణ మాదాపూర్ రవీందర్ ఇరుకు కోటేశ్వరరావు, అనంతుల రామనారాయణ పబ్బా రమేష్ వదిన పెల్లి శ్రీనివాస్ తక్కలపల్లి యుగంధర్ రావు భూపతి లక్ష్మీనారాయణ మాదాపూర్ రవీందర్ మల్యాల రాజు కోమండ్ల భూపాల్ రావు ప్రతాప్ శ్రీకాంత్ సింగర్ కొండ వేణుగోపాల్ ఇరుకుల శ్రీనివాస్ బాదం అనిల్ కుమార్ చింతల క్రాంతి శ్రీరామ్ కిరణ్ పాలకుర్తి శ్రీనివాస్ శంకరయ్య సింగరకొండ రామ్ రాజ్ గురుస్వాములు అర్చకులు మాలధర స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## ఏటూర్ నాగారం ఎంపీడీవో కార్యాలయలో అందుబాటులో ఆధార్ సేవలు



**ఏటూర్ నాగారం డిసెంబర్ 17(ప్రజా జ్యోతి ):** ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ%శీ% ఆవరణలో ఆధార్ సేవలు. ప్రజలకు అందుబాటులోకి రావడం జరిగింది. గత కొన్ని నెలలుగా మండల కేంద్రంలో ఆదార్ కేంద్రం లేకపోవడం తో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. ప్రజల సమస్యలు పరిష్కారం చేయడం కోసం ప్రభుత్వం ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసింది. ఆదార్ సేవలు అందుబాటులోకి రావడం తో గ్రామీణ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఆధార్ కేంద్రం ను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు ఆదార్ నిర్వాకులు కోరుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఆధార్ సేవలు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం పలు ఏర్పాట్లు చేసింది. ముఖ్యమైన వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న ఆధార్ సేవలు ఆధార్ నమోదు కొత్త వారికి 5 సంవత్సరాల లోపు పిల్లలకు ఆధార్ నమోదుఆధార్ లేని వారికి కొత్తగా నమోదుఆధార్ అప్డేట్ సేవలుగ్రామాల్లో క్రింది వివరాలు మార్చుకోవచ్చు:పేరు సవరణచిరునామా మార్పుజనన తేది సవరణఫోటో అప్డేట్ఫోన్ నంబర్ అప్డేట్బయోమెట్రిక్ (వేలిముద్రలు, కంటి స్కాన్)ఆధార్ అప్డేట్ కేంద్ర%శీ% లో గ్రామానికి సేవలు అందిస్తారు ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులకు ఉపయోగపడతాయిమండల కార్యాలయం కేంద్రంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించడం జరుగుతుంది .ఆధార్ సంబంధిత ఇతర సేవలు.ఆధార్ ప్రింట్. పీ వి సి కార్డ్ఈ ఆదార్ డౌన్‌లోడ్ఆధార్ %-% బ్యాంక్ లింక్ఆధార్ %-% రేషన్ కార్డు లింక్ఆధార్ %-% మొబైల్ నంబర్ లింక్.అవసరమైన పత్రాలురేషన్ కార్డు.ఓటర్ ఐడీ.జనన ధ్రువీకరణ పత్రం.స్కూల్ బోనాఫైడ్.చిరునామా ధ్రువీకరణ పత్రం. లు తీసుకురావాలి.

# వాగులోకి చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి వ్యక్తి మృతి





**ప్రజాజ్యోతి, రేగొండ నవంబర్ 17 :** రేగొండ మండలం, కనపర్తి గ్రామానికి చెందిన మునిగాల అనూష ,వయసు 26 సంవత్సరాలు, అను ఫిర్యాదురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ రోజు ఒక విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఫిర్యాదురాలి భర్త మునిగాల రాజు, తండ్రి పేరు నరసయ్య, కులం ముదిరాజు,వయసు: 30 సంవత్సరాలు వృత్తి: కుల వృత్తి పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.తమ కులవృత్తిలో భాగంగా ఈ రోజు మునిగాల రాజు చేపలు పట్టేందుకు వెళ్లి, ప్రమాదవశాత్తు వలలో చిక్కుకొని చలివాగు వద్ద నెటిలో మునిగి మృతి చెందినట్లు ఫిర్యాదురాలు మునిగాల అనూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు రేగొండ ఎస్సై శ్రీ కె. రాజేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# మున్సిపల్ ట్యాంకర్లతో త్రాగునీటి సరఫరా

## మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం



**నర్సంపేట డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):**నర్సంపేట ఒకటో వార్డు ప్రజలు గత వారం రోజుల నుండి నల్ల రాక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని.మిషన్ భగీరథ నల్ల నీళ్లు రెండు రోజుల నుంచి పలుచోట్ల లీకేజీలు ఉండడంతో కొన్ని ఇళ్లల్లోకి నీళ్లు రాకపోవడంతో మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం సమస్యను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి ఎలాగైనా ట్యాంకర్లు పంపించి ఇళ్లల్లోకి నీళ్లు రాని వారికి నీళ్ళు అందించే విధంగా చేయాలని కోరినారు.ఈ సందర్భంగా ఉదయం మున్సిపల్ నుండి ట్యాంకర్లు పంపించగా దగ్గరుండి ప్రతి ఇంటికి ట్యాంక్ తీసుకెళ్లి నీళ్లు అందించిన మాజీ కౌన్సిలర్..ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం మాట్లాడుతూ ఎక్కడైతే లీకేజీలు ఉన్నాయో అతి త్వరలోనే మరమతులు చేయాలని 1వ వార్డు ప్రజలందరికీ నీళ్ల అందించాలని అన్నారు.1వ వార్డులోని పలు గల్లీలో మిషన్ భగీరథ కనెక్షన్ లేని ఇళ్లల్లోకి కొత్త కనెక్షన్లు ఇవ్వాలని తెలియజేసినారు.గత సంవత్సర కాలం నుండి 1వ వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు ఉన్నాయని.. నేను ఎన్నోసార్లు పేపర్ ప్రకటనలు ఇవ్వగా.. కొంతవరకు ఆనాడు ఉన్న ఏఈ మరమతులు చేయించడం జరిగింది.మిగతా లీకేజీలు ఇప్పటివరకు ముట్టుకోకుండా అలాగే గాలికి వదిలేయడం జరిగింది.పలుమార్లు ప్రస్తుత మున్సిపల్ ఏఈ అసిస్టెంట్ ఏఈ లకు కూడా పైప్ లైన్ లీకేజీ సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.. ఆయన వారు ఎలాంటి పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు.మున్సిపల్ అసిస్టెంట్ ఏఈ మాట్లాడుతూ నల్ల నీరు అలాగే వస్తుంది పైనుండే వస్తలేవు.. మీరెవరు మమ్మల్ని అడిగేందుకు వారి నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారు అని తెలిపారు..ఒక స్థానిక మాజీ కౌన్సిలర్ గా ప్రజల తరపున మాట్లాడి పోరాడే హక్కు నాకు ఉంటది అని.. సమస్య వచ్చినప్పుడు కచ్చితంగా అధికారులను నిలదీసి అడుగుతా అని అన్నారు.. ఒక ప్రజా ప్రతినిధికే కాదు ప్రతి ఒక్క పౌరుడికి ప్రజల తరపున పొట్లాడే హక్కు ఉంటది అని తెలియజేశారు..ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు మేల్కొని మరమ్మతులు చేయించి వార్డు ప్రజలందరికీ నల్ల నీళ్లు అందించాలని కోరారు.. లేని యెడల బిందెలు పట్టుకొని 1వ వార్డు మహిళా అక్క చెల్లెల తో కలిసి మున్సిపల్ ఆఫీస్ ముట్టడిస్తామని అన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలుతెలియజేసిన

## అరూరి రమేష్.

**వర్ధన్నపేట, డిసెంబర్ 17(ప్రజా జ్యోతి):** ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన ఆడెపు స్రవంతి-దయాకర్ సర్పంచ్ గా మరియు వార్డ్ మెంబర్లు బిజెపి, బిఆర్ఎస్ మద్దతుతో గెలుపొందిన సందర్భంగా వారికిమరియు హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామానికి తాళ్లపెల్లి కుమారస్వామి సర్పంచ్ గా బిజెపి, బిఆర్ఎస్ మద్దతుతో గెలుపొందిన సందర్భంగా వారికివర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సినపెల్లి రాజు మరియు వార్డ్ మెంబెర్స్ ను బిజెపి, బిఆర్ఎస్ మద్దతుతో సర్పంచ్ గా గెలుపొందిన సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్.



# కోట్ల రూపాయలతో టెండర్ అయిన పనులను కొనసాగించాలంటూ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం

### బిఆర్ఎస్ పట్టణ కమిటీ



**నర్సంపేట నెంబర్ 17 (ప్రజా జ్యోతి):**
నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి టీయుఎఫ్ ఐడీసీ నీధుల నుండి తెచ్చిన 42 కోట్ల రూపాయలతో టెండర్ అయినా పనులను కొనసాగించాలంటూ మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన నర్సంపేట బిఆర్ఎస్ పట్టణ కమిటీ.నర్సంపేట పట్టణ అధ్యక్షులు నాగిల్లి వెంకటనారాయణ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ నల్ల మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసి.గత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట పట్టణ అభివృద్ధికై టీయుఎఫ్ఐడీసీ నుండి జీవో ఈ 1/04/టీ యు ఎఫ్ డీఐసీ/సి ఎన్/2018-19..తేదీ 02-08-2019 న 42 కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందని ఆనాడే నర్సంపేట పట్టణ అభివృద్ధికి 40 రకాల పనులను గుర్తించి కౌన్సిల్ ఆమోదం తెలిపి..టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయి..గుర్తించిన పనులు ప్రారంభమై.పనులు పురోగతిలో ఉన్నాయని తెలియజేశారు .కానీ గత 2 సంవత్సరాల నుండి పనులు నిలుపుదల చేశారని.. కావున ఆగిపోయిన పనులను పునరుద్ధరించి నర్సంపేట పట్టణ అభివృద్ధి కొనసాగించాలని బిఆర్ఎస్ పట్టణ కమిటీ మున్సిపల్ కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు..ఈ కార్యక్రమంలో బి ఆర్ టీ యు జిల్లా అధ్యక్షులు గోనే యువరాజ్, పట్టణ ఉపాధ్యక్షులు మండల శ్రీనివాస్,మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ దేవోజు సదానందం, ఎండి పాషా,శివరాత్రి స్వామి,గద్దె చంద్రమౌళి,పెండం వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు పైసా ప్రవీణ్,సంపంగి సాలయ్య, సంకినేని హనుమంతరావు,బైరినాగరాజు,అలకుం మురళి,సారంగం,పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షులు దేవోజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా దేవాలయం వద్ద సిసి రోడ్డు నిర్మాణం

### మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్

**నర్సంపేట డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):**
నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్ లో సాయిబాబా దేవాలయం వద్ద చుట్టూ దాదాపు 300 మీటర్ల మేర డ్రైన్ టూ డ్రైన్ (మోరి నుండి మోరి వరకు) సిసి రెడ్డి నిర్మాణం పనులు ప్రారంభమైనాయి ఈ సందర్భంగా 22వ డివిజన్ మాజీ కౌన్సిలర్ నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితం టెండర్ అయిన అభివృద్ధి పనులు ప్రారంభమైనాయి సాయిబాబా దేవాలయం చుట్టూ ఉన్న రోడ్లను మోరి నుండి మోరి వరకు పూర్తిస్థాయిలో మట్టి లేకుండా భక్తుల సౌకర్యార్థం ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పూర్తి సహకారం తో నిర్మాణం పనులు జరుగుతున్నాయని సాయిబాబా దేవాలయానికి వచ్చే భక్తులకు అరికాలకు మట్టి అంటకుండా రోడ్ల నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోయ శ్రీనివాస్ వార్డ్



డెవలప్మెంట్ కమిటీ సభ్యులు కొంపెల్లి సాంబయ్య వెంగళ రాములు సంఘపు రమేష్ వెంగళ సదానందం కాంగ్రెస్ పార్టీ నాయకులు దండం రతన్ కుమార్, కటారి ఉత్తమ్ కుమార్, జీజుల కార్తీక్, వాజిద్, సాయిబాబా దేవాలయం కమిటీ సభ్యుడు దూపటి గురుసాయి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన పర్వతగిరి సర్పంచ్

**పర్వతగిరి, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా పర్వతగిరి గ్రామ సర్పంచ్ చీదురు శంకర్,ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అభినందించి శాలువాతో సత్కరించారు. ఇటీవల జరిగిన మొదటి విడత పంచాయతీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పర్వతగిరి అభ్యర్థులు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులను శాలువాతో సత్కరించి



అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కుసం రాంచందర్,ఉపాధ్యక్షులు చనమాల నరసయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు నరెడ్ల సంతోష్,కందికట్ల అనిల్ పర్వతగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు క్రియాశీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో నిర్వహించిన మారథాన్ పోటీలలో మెడల్స్ సాధించిన బుర్ర లాస్య.

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, డిసెంబర్ 16.**
భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ సునీత ల కూతురు బుర్ర లాస్య గౌడ్ , అమెరికాలోని అలభామ యూనివర్సిటీ ఆధ్వర్యంలో స్టేట్ హాన్సవిల్ సిటీలో 21 కిలోమీటర్ల మారథాన్ విభాగంలో పాల్గొని మెడల్స్ పొందడం జరిగింది.




అలాగే గతంలో అమెరికాలో నిర్వహించిన తెలంగాణ అండర్ 19 క్రికెట్ పోటీలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది ఈ సందర్భంగా లాస్యను తల్లిదండ్రులు బంధుమిత్రులు అభినందించారు.

# వాగ్దేవి కళాశాలలో ఉద్యోగ అవకాశాలపై వర్క్ షాప్




**వరంగల్ సిటీ, డిసెంబర్ 17(ప్రజాజ్యోతి):**
వరంగల్ నగరంలోని బొల్లికుంటలో గల వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లో బుధవారం ఏం.ఎస్.ఎం.ఈ మరియు ఈ.డి సెల్ వారు సంయుక్తంగా ఈ.సి.ఈ డిపార్ట్మెంట్ ఆద్వర్యంలో విద్యార్ధులకు వెరీ లార్జ్ స్కేల్ ఇంటిగ్రేషన్ సాంకేతికపై అవగాహన మరియు ఉద్యోగ అవకాశాలపై ఒక రోజు సదస్సు (వర్క్ షాప్) నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగావిదార్థులకు వెరీ లార్జ్ స్కేల్ ఇంటిగ్రేషన్(వి.ఎల్.ఎస్.ఐ) సాంకేతికపై వక్త చిలువుల కస్తూరి అవగాహన కల్పించడమైనది. వి.ఎల్.ఎస్.ఐ ఉద్యోగ మార్కెట్ సెమీకండక్టర్ టెక్నాలజీ పట్ల మక్కువ ఉన్న ఫ్రెషర్లకు ఆశాజనకమైన అవకాశాలను అందిస్తుంది. వారి సాంకేతిక నైపుణ్యాలను పెంచుకోవడం, ఆచరణాత్మక ప్రాజెక్టులను చేపట్టడం, పరిశ్రమ నిపుణులతో నెట్వర్కింగ్ చేయడం మరియు ఇంటర్వ్యూలకు శ్రద్ధగా సిద్ధం కావడం ద్వారా, ఫ్రెషర్లు వి.ఎల్.ఎస్.ఐ ఉద్యోగాలను పొందడంలో విజయం సాధించడానికి తమను తాము సిద్ధం చేసుకోవచ్చు. బలమైన సాంకేతిక చతురత మాత్రమే కాకుండా, అనుకూలత, జట్టుకృషి, సమస్య పరిష్కార నైపుణ్యాలు మరియు సాంకేతికత పట్ల నిజమైన మక్కువను ప్రదర్శించే అభ్యర్థులను యజమానులు కోరుకుంటారు. సరైన విధానం మరియు మనస్తత్వంతో, ఫ్రెషర్లు వి.ఎల్.ఎస్.ఐ యొక్క డైనమిక్ ప్రపంచంలో ప్రతిఫలదాయకమైన కెరీర్ ప్రయాణాన్ని ప్రారంభించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ సి ఈ విభాగాధిపతి డా.సుదీర్ రాజా, ఈ డి సెల్ కో ఆర్డినేటర్ బి సంతోష్ కుమార్ మరియు అధ్యాపకులు హాజరయ్యారు.

# నూతన సర్పంచ్ ను సన్మానించిన

### గోనె రాంప్రసాద్

**వరంగల్ సిటీ, డిసెంబర్ 17(ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం ఒంటిమామిడి పల్లి గ్రామంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో ఆడేపు స్రవంతి దయాకర్ బిఆర్ఎస్ మద్దతుతో అధిక మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా వరంగల్ కరీమాబాద్ కు చెందిన దస్తావేజు



లేఖరుల సంఘం నేత గోనె రాంప్రసాద్ బుధవారం ఆడెపు దయాకర్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఒంటిమామిడి పల్లి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.

# ఘనంగా పెన్షనర్స్ డే సీనియర్ పెన్షనరులు

### ఫ్యామిలీ పెన్షనర్లకు సన్మానం

**రాయపర్తి డిసెంబర్ 17 ప్రజా జ్యోతి:**రాయపర్తి మండల కేంద్రంలోని రాయపర్తి మండల పెన్షన్ దారుల సంఘం ఆధ్వర్యంలో సీనియర్ పెన్షనర్లు మరియు ఫ్యామిలీ పెన్షనర్లను బుధవారం ఘనంగా సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఎండి ఉస్మాన్



రావుల భాస్కరరావు ఆధ్వర్యంలో తుమ్మల ఎల్లయ్య, పెదగొని ప్రేమనీల , సోమలక్ష్మి మురలాచారి నీ సీనియర్ పెన్షన్ దారులకు సన్మానం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో ఎండి ఉస్మాన్ మరియు రావుల భాస్కరరావు మాట్లాడుతూ డిఎస్ నకార ఆధ్వర్యంలో పెన్షనర్లు గౌరవప్రదంగా బ్రతికేందుకు 1982 డిసెంబర్ 17న సుప్రీంకోర్టులో సాధించిన ఘనవిజయం స్ఫూర్తిదాయకమైనదని పెన్షనర్లకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించిందని అన్నారు ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షులు ఆకుల నరేందర్ రావు, ఎండి రహీం ,ప్రేమలీల ,భాగ్యలక్ష్మి ఉప్పు రామ్మూర్తి తదితర సీనియర్ పెన్షనర్లు పాల్గొన్నారు.

# ముగిసిన గ్రామపంచాయతీ ఎన్నికలు

**బుధవారం జరిగిన మూడో విడత మండలాల్లో ప్రశాంతంగా పోలింగ్**

**నాలుగు మండలాల్లో 86.45 శాతం పోలింగ్ నమోదు**

**హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్**



**హనుమకొండ డిసెంబర్ 17(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా లో గ్రామపంచాయతీ ఎన్నికల మూడో దశ పోలింగ్ హనుమకొండ జిల్లాలోని నాలుగు మండలాల్లో బుధవారం ప్రశాంతంగా జరిగినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడించారు. హనుమకొండ జిల్లాలో మూడో విడత ఎన్నికలలో భాగంగా ఆత్మకూరు, దామెర, నదికూడ, శాయంపేట మండలాల్లో ఉదయం 7 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరిగిందని పేర్కొన్నారు. నాలుగు మండలాల్లో పోలింగ్ శాతం 86.45 నమోదైయ్యింది. ఆయా మండలాల పరిధిలో ఓటు హక్కును వినియోగించు కునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటవరకు పోలింగ్ జరిగింది. మధ్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ కేంద్రాలలో సర్పంచ్, వార్డు స్థానాలకు పోలైన ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. అభ్యర్థుల సమక్షంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ను ఎన్నికల అధికారులు మొదలుపెట్టారు. వార్డులు, సర్పంచ్ అభ్యర్థులకు వచ్చిన ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ఎన్నికల అధికారులు వెల్లడించారు. మండలాల వారీగా పోలైన ఓట్లు,ఆత్మకూర్ మండలంలో 24844 ఓట్లు పోల్ కాగా 87.43 పోలింగ్ శాతం నమోదయ్యింది. దామెర మండలంలో 19602 ఓట్లు పోల్ కాగా 89.58 పోలింగ్ శాతం, నడికూడ మండలంలో 23362 ఓట్లు పోల్ కాగా 85 పోలింగ్ శాతం, శాయంపేట మండలంలో 28436 ఓట్లు పోల్ కాగా 84.74 పోలింగ్ శాతం నమోదయింది. ఈ నాలుగు మండలాల్లో మొత్తం 96244 ఓట్లు పోల్ కాగా 86.45 పోలింగ్ శాతం నమోదైయ్యింది.మూడు విడతలు ప్రశాంతం గ్రామపంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించగా జిల్లాలో మూడు దశలు ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. మొదటి విడత ఎన్నికలు ఈ నెల 11వ తేదీన, 14న రెండో విడత ఎన్నికలు జరిగాయి. గ్రామపంచాయతీలకు మూడో విడత ఎన్నికలు బుధవారం (17వ తేదీన )జిల్లాలోని నాలుగు మండలాల్లో ప్రశాంతంగా ముగిశాయి. హనుమకొండ జిల్లాలో తొలి విడత లో భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగగా, రెండో విడతలో ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో ఎన్నికలు జరిగాయి. మూడో విడతలో జిల్లాలోని ఆత్మకూరు, దామెర, నడికూడ, శాయంపేట మండలాలకు సంబంధించిన గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు బుధవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మూడు విడతల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు చేయడంతో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా పూర్తయ్యాయి.

# అభివృద్ధి పనులు నాణ్యతతో వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి

**రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ**



**గోదావరిఖని , డిసెంబర్ 17(ప్రజా జ్యోతి):** అభివృద్ధి పనులు నాణ్యతతో వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ ఆదేశాలు జారీ చేశారు.అభివృద్ధి పనులపై కార్పొరేషన్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో బుధవారం ఆమె సమీక్ష జరిపారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ అవసరమైన మనుషులు,యంత్రాలు,వస్తువులు ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని,ప్రారంభించిన పని అంతరాయ%శీ% లేకుండా కాంట్రాక్టర్లు కొనసాగించేలా పర్యవేక్షించాలని సూచించారు.నిర్ణీత కాల వ్యవధిలో అభివృద్ధి పని ప్రారంభించని,పూర్తి చేయని కాంట్రాక్టర్ లకు నోటీసులు జారీ చేయాలని,శ్రమ,మని,తగిన కారణం లేకుండా జాప్యం జరిగినట్లు గుర్తిస్తే బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని విజ్ఞప్తి చేశాడు అన్నారు.ఆక్రమణలు తొలగించి రోడ్డు వెడల్పు పనులు నిరాటంకంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో కార్పొరేషన్ ఎస్.ఇ గురువీర,ఇఇ పివి రామన్,ఎ సి పి శ్రీహరి,టి పి ఎస్ నవీన్,సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్,డి ఇ,ఎఇ పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గ్రామపంచాయతీ ఎన్నికలు

**- పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 17:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్‌లో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సాగుతున్నట్లు పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి తెలిపారు. బుధవారం ఓదెల, సుల్తానాబాద్, పెద్దపల్లి, ఎలిగేడు మండలాల పరిధిలో పోత్కపల్లి, మడక, ఓదెల, కొలనూరు గ్రామాల్లో ఎన్నికలు జరుగుతున్న పలు పోలింగ్ కేంద్రాలను డీసీపీ స్వయంగా సందర్శించి, పోలింగ్ సరళి, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి ఓటర్లు స్వేచ్ఛగా, భయంలేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీసీపీ తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో పెట్రోలింగ్ వాహనాలు, ప్రత్యేక పోలీస్ బృందాలు నిరంతరం గస్తీ నిర్వహిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ తదితరులు డీసీపీ వెంట ఉన్నారు.

# ఓటమి ఎరుగని నేత 'పర్వతగిరి మహేశ్వరి రాజు'

**- ఇనుగాల సహకారంతో విజయం**

**-ఒకే కుటుంబాన్ని మూడవ సారి వరించిన పదవి**

**-మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి వ్యాఖ్యలతో బిఆర్ఎస్ అభ్యర్థి ఓటమి**



**ఆత్మకూరు, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు సర్పంచ్ అభ్యర్థిగా పర్వతగిరి మహేశ్వరి రాజు ఎన్నికయ్యారు. ఆత్మకూరు మండలంలో మూడవ దఫా సర్పంచ్ ఎన్నికలు బుధవారం జరిగాయి. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి పర్వతగిరి మహేశ్వరి సమీప అభ్యర్థి పాపని రూపాదేవి పై విజయం సాధించారు. మొదటి సారి రాజకీయ ప్రవేశం చేసిన మహేశ్వరి 2014 సంవత్సరంలో ఆత్మకూరు ఎంపిటిసి గా గెలుపొందారు. తదనంతరం ఆమె భర్త పర్వతగిరి రాజు 2019 లో సర్పంచ్ గా బిఆర్ఎస్ అభ్యర్థి పై గెలుపొందాడు. ఇప్పుడు మహేశ్వరి సర్పంచ్ గా గెలుపొందారు. దీంతో తిరుగు లేని నేతగా పర్వతగిరి మహేశ్వరి రాజు ఎదిగి ఆత్మకూరు ప్రజల సహకారంతో వీరి కుటుంబంలో మూడవ సారి పదవి వరించింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రాంరెడ్డి సహకారంతో మహేశ్వరి సర్పంచ్ గా ఎన్నికయ్యారు. ఆత్మకూరు లో 14 వార్డులు ఉండగా 10 వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు, 4 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. ఈ సందర్భంగా ఇనుగాల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ.. అన్ని వర్గాల సహకారంతో ఈ విజయం వరించిందన్నారు. మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఓటర్ల పట్ల చేసిన వ్యాఖ్యల పట్ల ఆయన ఘాటుగా స్పందించారు.

# కన్నాలలో కాంగ్రెస్ ఘన విజయం

**గుండేటి రాజేష్ (నాగార్జున)కు ఘన సన్మానం**

**విజయోత్సవ ర్యాలీలో వెల్లువెత్తిన జనసందోహం**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 15 :** పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సర్పంచ్ పదవికి పోటీ చేసిన మల్కా రామస్వామి ఘన విజయం సాధించారు.ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన కన్నాల గ్రామ కాంగ్రెస్ ఇన్‌చార్జి గుండేటి రాజేష్ ( నాగార్జున)ను గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు. మల్కా రామస్వామిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన నాటి నుంచి ఎన్నిక పూర్తయ్యే వరకు పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ, ముఖ్య నాయకులను కలుస్తూ, అసంతృప్తులను బుజ్జగిస్తూ చాణక్య నీతితో వ్యూహాలు రచించి గెలుపు దిశగా నడిపించిన ఘనత గుండేటి రాజేష్‌కు దక్కిందని నాయకులు కొనియాడారు. పార్టీ అంటే సుప్రీమ్, పార్టీకి పని చేసే అభ్యర్థిని పార్టీ గుర్తిస్తుందనే నినాదంతో స్థానిక క్యాడర్‌లో ఉత్సాహం నింపారని, సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మాజీ ఎంపీటీసీ దేవి లక్ష్మీ నరసయ్యను ఉపసంహరింపజేసి పార్టీ ఐక్యతను కాపాడారని తెలిపారు. కన్నాల గ్రామంలోనే తిష్ట వేసి, ప్రతి కదలికను పర్యవేక్షిస్తూ, చివరి వరకు పోరాడి అభ్యర్థిని గెలిపిస్తానని కాంగ్రెస్ పెద్దలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని ప్రశంసించారు.ఈ సందర్భంగా కన్నాల గ్రామంలో ఘన విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో సర్పంచ్ మల్కా రామస్వామి, ఉప సర్పంచ్ సయ్యద్ చాంద్ పాషా, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ దేవి స్రవంతి, మాజీ సర్పంచ్ చంద్రకళ, సీనియర్ నాయకులు ఎండి. ఫయాజ్, బుర్ల నారాయణ, డాక్టర్ శ్వేత తిరుపతి, యువతతో పాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పోలింగ్ సరళి, ఓట్ల లెక్కింపును పర్యవేక్షించిన డీసీపీ

**సమస్యాత్మక కేంద్రాల్లో ముందస్తు భద్రత**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 17 :** పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఎన్నికల పోలింగ్ సరళి, ఓట్ల లెక్కింపును క్షుణ్ణంగా పర్యవేక్షించారు. స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్‌తో కలిసి సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ నుంచే పోలింగ్ కేంద్రాల పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ సీసీ కెమెరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌కు అనుసంధానం చేసి, ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. డీసీపీ రామ్ రెడ్డి ఎన్నికల సరళిపై అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ముందస్తుగా భద్రతా బలగాలను మోహరించినట్లు తెలిపారు.